యుద్ధ ప్రమాదంనుండి బిడ్డలరక్షణకు వివిధదేశాల మధ్య స్నేహ సహకారాలకోసం అవిరళకృషి

సాగించాలని స్విట్జర్లాండ్‌లో జరిగిన తల్లుల ప్రపంచ సమావేశం విజ్ఞప్తి

ఈ సంవత్సరం ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో స్విట్జర్లాండులోని లాసానీ నగరంలో తల్లుల ప్రపంచ సమితి సమావేశం జరిగింది. ఈసమావేశానికి భారతదేశంనుండి వెళ్ళిన ప్రతినిధులలో ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘాధ్యక్షురాలు డాక్టర్ జె. వి. లక్ష్మిగారు కూడా ఉన్నారు. సమావేశ విశేషాల గురించి, ప్రపంచ మహిళలందరికీ ఈ సమావేశం చేసిన విజ్ఞప్తి గురించి శ్రీమతిలక్ష్మి ఈ వ్యాసంలో తెలియజేస్తున్నారు.

తల్లుల ప్రపంచ మహాసభ స్విట్జర్లాండులో లాసానీ నగరంలో 1955 సంవత్సరం జూలైనెల 7, 8, 9, 10 తేదీలలో జరిగింది. ఆ మహాసభలో డెబ్బయి తొమ్మిది దేశాల నుండి వెయ్యిమందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ దేశాలనుండి వివిధ దృక్పథాలతో వచ్చిన మహిళలందరూ సుస్థిర శాంతి స్థాపనకు, యుద్ధ ప్రమాదంనుండి తమ బిడ్డల రక్షణకు ఆనాడు ఒక అంగీకృత అభిప్రాయానికి రాగలిగారు.

నాలుగుఅగ్రరాజ్యాలకీ ఒక సందేశాన్ని, ప్రపంచంలోని తల్లులందరికీ ఒక ఆదేశాన్ని ఏకగ్రీవంగా రూపొందించగలిగారు. మహాసభలో పాల్గొన్న ప్రతినిధులందరూ అంతటితో వారి బాధ్యతలు పూర్తి కాలేదని అభిప్రాయపడ్డారు. మహాసభ ప్రారంభించిన కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించుటకు ఒక శాశ్వత కమిటీని ఏర్పాటు చేయవలెనని, ఆ కమిటీ నూతనపద్ధతుల ననుసరించి, మహాసభ ఆదేశాలను అమలులో పెట్టుటకు సమావేశమవుతూ ఉండాలని నిర్ణయించింది. తల్లుల మహాసభను ఏర్పాటుచేయడంలో ప్రముఖపాత్ర వహించిన ప్రపంచ మహిళాసమాఖ్య తల్లుల కమిటీని సమావేశపరచే బాధ్యతను తీసుకోవాలని ఆనాడు నిర్ణయించారు. శాంతి, మహిళా ఉద్యమాలలో ప్రముఖురాలు, ప్రపంచ మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు, స్టాలిన్ శాంతి బహుమానపరిగ్రహీత, స్వీడనుదేశస్థురాలు అయిన డాక్టర్ యాండ్రియా యాండ్రన్ శాశ్వత కమిటీకి అధ్యక్షురాలుగా ఎన్నుకోబడినది.

మహాసభానంతరం మహాసభ రూపొందించిన ప్రణాళిక బిడ్డల రక్షణకు తహతహలాడే తల్లులందరినీ ఆకర్షించ గలిగింది. శాంతి స్థాపనకు, మానవాభ్యుదయానికి పాటుబడే స్త్రీలందరినీ, ఈ ప్రణాళిక కార్యరంగంలోకి దింపింది. వివిధ దేశాలలోని ప్రముఖ మహిళలు, మహిళాసంస్థలు తల్లుల ప్రపంచ మహాసభ ఇచ్చిన సందేశాన్ని అసంఖ్యాక స్త్రీలకు అందదేశారు

వివిధ దేశాలలో ఉద్యమం

ఉత్తర ఆఫ్రికాలోని ఫ్రెంచివైపు కులందరినీ ఇళ్ళకు మరలించాలనే ఆందోళనకు నాయకత్వం వహించి ఫ్రెంచి మహిళాసంస్థ లక్షలకొలదీ స్త్రీల సంతకాలతో ఒక దరఖాస్తును ఫ్రెంచిప్రభుత్వానికి సమర్పించింది బ్రిటనులోని జాతీయ మహిళాసమాఖ్య, సుస్థిర శాంతి స్థాపనకు సమాలోచనలు కొనసాగించవలెనని కోరుతూ విదేశాంగమంత్రుల సమావేశంలో పాల్గొంటున్న బ్రిటిషు ప్రధానమంత్రి కొక దరఖాస్తునుసమర్పించింది.

జర్మను ఫెడరలు రిపబ్లిక్కులో స్త్రీలు ఏర్పాటు చేసిన శాంతి మహాసభకు హాజరయిన 800 మంది ప్రతినిధులు జర్మనీని నిష్పక్షపరచేందుకు శాంతిస్థాపనకు తక్షణ చర్యలు అన్వేషించవలెనని కోరుతూ, జెనీవాలో సమావేశమయిన నాలుగు అగ్రరాజ్యాలకు ఒకదరఖాస్తును అందజేశారు దక్షిణాఫ్రికాలోని ట్రాన్సువాల్‌లో జరిగిన తల్లుల మహాసభలో ఆఫ్రికనేతర బిడ్డల విద్యావకాశాలని ఆటంకపరచే జాతి వివక్షత చట్టాలకు అసమ్మతి తెలుపుతూ ప్రిటోరియాలోని మంత్రులకద్దకు వెయ్యిమంది స్త్రీలతో ఒక రాయబారం పంపడానికి నిర్ణయించారు జపానులో అణుఆయుధాలకు వ్యతిరేకంగా మహిళాసంస్థలు విరివిగా ప్రచారం చేస్తున్నాయి.

అణు ఆయుధాల ప్రమాదాన్ని, వాటి వుపయోగ ఫలితంగా వారనుభవించిన బాధలను తెలియజేస్తూ ప్రపంచ ప్రజలకు ఒక విజ్ఞప్తిచేశారు.

జపాను తల్లుల సందేశాన్ని అందుకొని, అణు ఆయుధాల నిషేధాన్ని కోరుతూ భారతదేశంలో సేకరించిన సంతకాలలో మహిళలు, మహిళా సంస్థలు ప్రముఖపాత్ర నిర్వహించాయి.

ఈ విధంగా మహాసభ కార్యకలాపాలు అమెరికా, యూరప్‌లలోని స్త్రీలను ఏవిధంగా కదిలించాయో అదేవిధంగా ఆఫ్రికా, ఆసియా, ఆస్ట్రేలియాలలోని స్త్రీలను కూడా కదలించాయి. యుద్ధ ప్రమాదాన్నుంచి వారి బిడ్డలను రక్షించుకొనుటకు, నిరాయుధీకరణకు వివిధదేశాలలోని స్త్రీలు పడిన ఆందోళన వారిని కార్యోన్ముఖులుగా చేసింది. ఈ కారణంచేతే, తల్లుల మహాసభ నిర్ణయానుసారంగా లాసానీలో ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో జరిగిన తల్లులకమిటీ ప్రథమసమావేశానికి 36 దేశాలనుండి 66 గురు ప్రతినిధులు హాజరయినారు అటు ఉత్తర, దక్షిణఅమెరికాలనుండి, మధ్యప్రాచ్య రంగంలోని ఈజిప్ట్, జోర్డాను, సిరియా మొదలగు దేశాలనుండి, తూర్పు ఆసియాలోని జపాను, చైనా, ఇండోనేషియా, ఇండియాలనుండి, యూరప్‌లో దాదాపు అన్నిదేశాలనుండి, ఆఫ్రికా నుండి ప్రతినిధులు ఎంతో వ్యయప్రయాసలకోర్చి కొన్నివేలమైళ్లు ప్రయాణ మొనర్చి ఈ సమావేశానికి హాజరయ్యారు.

తల్లుల ప్రపంచ మహాసభ ఆశయాలను అమలులో పెట్టుటకు జాతి మత వృత్తి భేదంలేకుండా వివిధ జాతీయ, అంతర్జాతీయ మహిళాసంస్థలకు చెందిన మహిళలందరూ ఈ సమావేశానికి హాజరయినారు. "ప్రపంచ మహిళా సమాఖ్య," "వుమన్స్ ఇంటర్నేషనల్ లీగ్ ఫర్ పీస్ ఎండ్ ఫ్రీడమ్" "వర్జిన్ ఫెడరలిస్టు యూనియను"కు సంబంధించిన మహిళాశాఖ, పశ్చిమ జర్మనీలోని "మహిళా శాంతి వుద్యమ" కార్యకర్తలు, అమెరికాలోని "మాబిడ్డలను కాపాడండి" అనే శాంతి సంఘ నిర్మాతలు, "పోలీషు కాథలికు సంస్థ", ఉత్తర ఆస్ట్రియానుండి "మెథాడిస్టు స్త్రీల సంఘం", ఇటాలియను కాథలిక్కు సంఘం, బెల్జియంలోని స్త్రీ సహకార సంఘం మొదలుగాగల వివిధ దృక్పథాలకు చెందిన మహిళాసంస్థలనేకం ఈ సమావేశంలో పాల్గొన్నాయి.

హాజరయిన ప్రతినిధులలో ప్రభుత్వ సభ్యులు, పట్టణాలమేయర్లు, యూనివర్సిటీ, ప్రొఫెసర్లు టీచర్లు, డాక్టర్లు మొదలయిన ప్రముఖ వ్యక్తులున్నారు.

కొరియా యుద్ధంలో పాల్గొనాక్షతగాత్రుడై పక్షవాతంతో ఇంటికి తిరిగి వచ్చిన అమెరికన్ యువకుని తల్లి, బ్రాడాను ప్యాక్టరు వ్యతిరేకంగాపోరాడుతున్న జోర్డానుమహిళా సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళలు, రెండు మార్లు ప్రపంచ యుద్ధానికి కారణమయిన జర్మనీ తిరిగి యుద్ధ కూటములలోకి ప్రవేశించి ఆయుధాలను సేకరిస్తున్న పశ్చిమ జర్మనీ ప్రభుత్వ విధానాన్నిమాచి ఆక్షేపణ పరుచుచున్న పశ్చిమ జర్మనీ మహిళా ఉద్యమ నాయకులు, రెండు ప్రక్కలా రెండు గ్లాసులలాగా ఒక వైపు పశ్చిమ జర్మనీ, మరొకవైపు పోలియన్ వర్క్షాప్పులుతిరుగుచేసే మాగతేమ కానున్నదో అని రోజూ అలజడి చెందుతున్న ఫ్రెంచి మహిళల ప్రతినిధులు సమావేశానికి హాజరయిన వారిలోవున్నారు. కమిటీఅధ్యక్షురాలు డాక్టరు యాండ్రియా యాండ్రీను సమావేశాన్ని ప్రారంభించింది. గత సంవత్సరం తల్లుల మహాసభలో వివిధ దేశాల, జాతుల, దృక్పథాలకు చెందిన ప్రయత్నాలను ఆనాటి సహృదయ వాతావరణ ఫలితంగా రూపొందించబడిన శాశ్వత కమిటీని ప్రతినిధులకు జ్ఞాపకం చేశారు.

ఆ రోజుల్లోనే జెనీవాలో జరిగిన నాలుగు అగ్రరాజ్యాల సమావేశం ప్రపంచ ప్రజలందరిలోనూ ఎన్నో ఆశలు కలిగించిందని, వివిధ ప్రజల మధ్య స్నేహ సహకారాలకు, సుస్థిర శాంతి స్థాపనకు మార్గం సుగమం కాగలదని ప్రపంచ ప్రజలు సంతోషించారని, ఈ ఆశలు అణగారిపోకుండా జెనీవా వాతావరణాన్ని ఇంకా ముందుకు తీసికొని పోవలసిన బాధ్యత తల్లులందరిమీద వుందని ఆమె అన్నారు.

యుద్ధ ప్రమాదాన్నుంచి బిడ్డల రక్షణకు, నిరాయుధీకరణకు, వివిధ దేశ ప్రజలమధ్య స్నేహ సహకారాలకు వివిధదేశ ప్రజల జీవనస్థాయి పెంపుదలకు ప్రపంచ తల్లులు ప్రారంభించిన కార్యక్రమాన్ని విస్తృత పరచి ముందుకుతీసుకెళ్లాలిసిన బాధ్యత ఎంతయినా ఉందన్నారు.

యుద్ధప్రమాదాన్ని ఎదిరించాలి

హాజరయినవారిలో 32 మంది ప్రతినిధులుపాల్గొని విరివిగా చర్చలుజరిపిన తరువాత మూడు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినాయి. ఇందులో మొదటిది "యుద్ధప్రమాదం నుండి బిడ్డల రక్షణకు శాశ్వత కమిటీ చేసినప్రకటన". అది ఈక్రిందివిధంగా వుంది.

"అనుభవం వలన మనకు, మన సంసారాలకు యుద్ధంవలన కలిగే నష్టాలను తెలుసుకొన్నాం. ఈ రోజు సమూలంగా దేశాలను నాశనంచేసే అణు ఆయుధాల వుత్పత్తివలన, మన బిడ్డలు ఇంతకన్న ప్రమాదకరమయిన పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తున్నది.

"మాతృమూర్తుల హోదాలో ఈ ప్రమాదాన్ని అంతమొందించమని కోరవలసిన బాధ్యత మనందరిమీద వుంది. ఫ్యాక్టరీల్లో, పొలాల్లో అనేక వృత్తులలో పనిచేసి దేశసౌభాగ్యానికి తోడ్పడుతున్న మనం ఆ సంపదంతా యుద్ధప్రయత్నాలకు ఖర్చుచేయబడుతుంటే చూస్తూ మౌనం వహించలేము

"స్నేహ సహకార భావాలతో ప్రయత్నిస్తే, దేశాలమధ్య వుత్పన్న మయ్యే సమస్య లన్నిటినీ పరిష్కరించుకోగలమని మేము మనస్ఫూర్తిగా నమ్ముతున్నాం.

"తక్షణ యుద్ధప్రమాదాన్ని తొలగించేందుకు వీలుగా అంచెలవారీ నిరాయుధీకరణ జరగాలని మేము కోరుతున్నాం.

"అణు ఆయుధాల నిషేధం, పూర్తి నిరాయుధీకరణ జరిగేలోపుగా అణు ఆయుధాల పాటవ పరీక్షలను నిషేధిస్తూ ప్రభుత్వాలన్నీ ఒక అంగీకారానికి రావాలని మేము కోరుచున్నాము.

"ప్రపంచ సంపదంతా మానవాభ్యుదయానికి, శాంతి స్నేహ సహకార వాతావరణంలో పిల్లల పెంపకానికి ఉపయోగించబడవలెనని మేము కోరుచున్నాము

"స్త్రీ పురుషులందరు వివిధ దేశాల మధ్య స్నేహసహకారాలకు కృషి చేయవలెనని మేము కోరుచున్నాము"

రెండవ తీర్మానంలో సైప్రకటనను బలపరచమని కోరుతూ ప్రపంచమహిళలందరికీ ఒక విజ్ఞప్తి చేయబడింది.

మూడవది అగ్రరాజ్యాలకు సమర్పించుటకు ఒక సందేశం. రాబోవు నెలల్లో పసిఫిక్ మహాసముద్రంలో అణుఆయుధ పాటవపరీక్షలు జరుపుతారన్న వార్తలు కమిటీకి హాజరయిన ప్రతినిధులలో ఆందోళన కలిగించాయి. ఈ వార్తలను దృష్టిలో వుంచుకొని, మానవ వినాశనానికి కారణమయిన అణు ఆయుధ పాటవ పరీక్షలను వెంటనే నిషేధించుతూ ఒక అంగీకారానికి రావలసిందిగా కోరుతూ మూడు అగ్రరాజ్యాలకు శాశ్వత కమిటీ ఒక సందేశాన్ని పంపించింది.

బ్రిటనునుంచి సమావేశానికి హాజరయిన మిసెస్ దోరారూనెల్‌సు శాశ్వత కమిటీకి కార్యదర్శిగా ఎన్నుకొనడంతో సమావేశ కార్యక్రమం పూర్తయింది.

డాక్టర్ జె. వి. లక్ష్మి ఎం. బి. బి. యస్.

ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘాధ్యక్షురాలు.

రాక! "మధుబాబు"

నిశి!
అమావాస్య నిశి!
కసిపూసిన మసి!
చుక్కలుకూడా కనిపించని నిశి!
అద్దాలులేని మసకజోళ్లలోంచి లోకాన్ని పరికిస్తున్న నిశి!
కార్మికుని జీవనకుసుమాలను చెప్పులో తొక్కేసిన నిశి!
పేదాడి నవనాడుల్ని నిశ్శబ్దంగా నొక్కేసిన నిశి!
నల్లగా, మసిబొగ్గుగా, కాటుకలా నవ్విన, నవ్వుతూన్న నిశి!
కానీ –
రవ్వ!
నిప్పురవ్వ!
ఒకేవొక్క నిప్పురవ్వ!
భూస్వామి హృదయంలా, రెప్పలు గట్టిగా మూసుకు
కళ్ళుచూసిన చీకటిలా
బలంగా పెత్తనం చలాయిస్తున్న నిశికేసి
'ఒస్ యింతేనా!' అన్నట్టు చూసిన
ఒకే వొక్క నిప్పురవ్వ!
ఒకేవొక్క నిప్పురవ్వ అనంతమైన అగ్నిగోళం!
ఒకేవొక్క నిప్పురవ్వ తరుణారుణోదయానికి మూలకరణం!
ఒకేవొక్క నిప్పురవ్వ మానప్రాణ హరణాల
చీకటికి యెర్రటి సంకెల!
గిర్రున తిరిగి, పొలిమేరదాటి, యీశాన్యంనించి
వస్తున్నది, వస్తున్నది!!

సినిమా వార్తలు

భారతీయ మార్కెట్‌కోసం అమెరికన్ల తాపత్రయం

భారత చిత్రాలకు మార్కెట్ లేకుండా చేస్తూ, తమ చిత్రాలకు మార్కెట్ పెంచుకోడానికి అమెరికా ఫిలిమ్ నిర్మాతలు తమగుత్త వ్యాపార బలాన్ని ఉపయోగించుకోడానికి కృషి చేస్తున్నారు. ఇందువలన భారతచలన చిత్రనిర్మాతలలో పెరిగిన అసంతృప్తి తొలగించడానికి భారతీయులతో సంయుక్తనిర్మాణానికి సంప్రతింపులు సాగించుతున్నారు. జెమినీ, ట్వంటీయత్ సెంచరీ ఫాక్స్ కంపెనీలు సినిమాస్కోప్ చిత్రాన్ని సంయుక్తంగా తీయడానికి ఒడంబడిక చేసుకొన్నాయి. శాంతారాంతో కూడా ఇలాంటి ఒడంబడికే చేసుకొన్నారు. ఈనాడు అమెరికానుండి దిగుమతి అవుతున్న ఆట్టహాసంతో కూడిన చిత్రాలంటేను, రెడ్ ఇండియన్ సినిమాస్కోప్ చిత్రాలంటేను, అసంతృప్తి చెందుతున్న ప్రేక్షకులను అనుపులోకి తెచ్చుకోడానికి కొత్త పద్ధతులను ప్రారంభించుతున్నారు. పారమౌంట్ వారు మెడికల్ స్కూలర్ షిప్‌లు ఇస్తున్నారు. మెట్రోవారు 'సంగీత పోటీ' జరుపుతున్నారు. ఇలా తమ మంచితనాన్ని నిలబెట్టుకోవాలని తాపత్రయపడుతున్నారు ఈ కార్యక్రమానికి ఒక నిర్దిష్ట స్వరూపం ఇవ్వడానికి అమెరికన్ ఫిలిమ్‌చేంబర్స్ అధ్యక్షుడు ఎరిక్ జాన్‌సన్ భారతదేశంలో 8 రోజులు పర్యటన సాగించుతున్నాడు.

ఇటీవల అమెరికా ముడిఫిలిమ్, ప్రొజెక్టర్ల అమ్మకం చాలా తగ్గిపోయింది. దీనిని తిరిగి పునరుద్ధరించడానికికూడా మార్గాలను ఎరిక్ జాన్సన్ పరిశీలించుతాడట.

అమెరికాలో ఆవారా

ఈనాటికి 'ఆవారా' అమెరికాలో విడుదల కాబోతోంది. అమెరికాలో ప్రదర్శించతగిన సాంకేతిక స్థాయిని భారతీయచిత్రాలు పొందలేదని అమెరికన్ ఫిలిమ్ ప్రముఖులు భావిస్తున్నారట. ఇది చాలా శోచనీయమని శ్రీ కృష్ణమోహన్ ఇటీవల ప్రకటించారు. ఈవిషయమై భారతప్రభుత్వం చాలా అసంతృప్తిని కనబరచుతోందని పైప్రకటనవల్ల బోధపడుతూంది. చలన చిత్ర ప్రదర్శనంలో తమ గుత్తాధికారంపట్ల వివిధ దేశాలలో పెరుగుతున్న అసంతృప్తి తగ్గించడానికి కొంతవరకు చేస్తున్న ప్రయత్నమే 'ఆవారా' విడుదల. హాలీవుడ్ ప్రొడక్షన్ వారు దీనిని అమెరికా కెనడాలలో ప్రదర్శించుతారు.

బసంత్ వారి హోతింతాయి

బసంత్ వారి హోతింతాయి(క్రిందటి వారం పొరపాటున ప్రకటించినట్లు 'హోతింతాయికేటీ' కాదు.) బొంబాయిలో విడుదలయింది. ఏప్రియల్‌లో ఆంధ్రలో విడుదల అవుతుంది.

బుద్ధజయంతికి తయారవుతున్న హిందీ చిత్రాలు

బిమల్‌రాయ్ బుద్ధుని జీవితాన్ని గురించి తీస్తున్న డాక్యుమెంటరీ పూర్తి గావచ్చింది. నాగార్జునకొండ వద్ద, హంపీవద్ద కొన్ని దృశ్యాలను తీశారు. క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దంనుండి, క్రీస్తు తర్వాత 4వ శతాబ్దంవరకు ఏర్పడిన బౌద్ధ విహారాలలో నాగార్జునునికొండ, అమరావతి స్థూపాలనుండి సేకరించిన దృశ్యాలు అన్నిటికంటె బాగా వున్నాయని తెలుస్తూంది.

చేతన్ ఆనంద్, బౌద్ధయుగంనాటి చిత్రాన్ని "అంజలి" అనే పేరుతో తీస్తున్నారు.

మైసూర్‌లో ముడిఫిలిమ్ ఫ్యాక్టరీ

భారతదేశం ముడిఫిలిమ్ కోసం కోట్లకొలది రూపాయలు ఖర్చుపెడుతూంది. అందుకని మైసూరు ప్రభుత్వం ఈ పరిశ్రమను పెంపొందించాలని ప్రయత్నాలు కొనసాగించుకూంది 3 కోట్ల పెట్టుబడితో కృష్ణరాయ సాగర్‌వద్ద తూర్పు జర్మనీ టెక్నికల్ సహాయంతో నిర్మాణానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇంకా రెండేళ్ళలో మైసూరు ముడి ఫిలిమ్ మన మార్కెటుకు వస్తుంది.

ఆంధ్ర - తెలంగాణాలో ఫిలిమ్ పరిశ్రమ ముందున్న సమస్యలు

ఈనాడు తెలుగు చలనచిత్ర పరిశ్రమ ముఖ్యంగా ప్రదర్శనశాలలో లైసెన్సుల పద్ధతి చాల కష్టంగా వుంది. ఫిలిం చేంబరువారు చాలదళాలు ప్రభుత్వానికి మెమొరాండం ఇచ్చారు. ఆంధ్రలోని లైసెన్సింగు పద్ధతి, హైద్రాబాదులో లైసెన్సింగు పద్ధతి చాల వేరుగా వుంది. కనుక ఆంధ్ర-తెలంగాణాలో లైసెన్సింగు పద్ధతి విషయంలో ఒకే పద్ధతి ననుసరించాలి, కనుక ఒక విచారణ కమిటీ ఏర్పాటుచేయటం వారు ఒక రిపోర్టు ప్రకటించడం ఎంతైనా అవసరం.

ఆగ్నేయ ఆసియా దేశాలలో పృథ్వీరాజ్ పర్యటన

భారతదేశ సాంస్కృతిక ప్రతినిధి వర్గం ఒకటి పృథ్వీరాజ్ కపూర్ నాయకత్వాన ఆగ్నేయాసియాలో పర్యటించుతుంది. ఇందులో 20 మంది కళాకారులుంటారు. మృణాలినీ సారాభాయికూడా ఈ ప్రతినిధివర్గంలో వుంటుంది. ఏప్రిల్ 14న వీరి పర్యటన ప్రారంభమవుతుంది.

ఎజయవాడలో ప్రఖ్యాత గాయకురాలు యం. యస్. సుబ్బులక్ష్మి గానసభ

పద్మవిభూషణి, కోకిలగాన శ్రీమతి యమ్ యస్ సుబ్బులక్ష్మి వారి బృందం సంగీతసభ గి 1-4-1956 ఆదివారం సాయంత్రం 5నుండి 8వరకు విజయవాడ శ్రీదుర్గాకళామందిరంలో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారి సమక్షమున శ్రీ కనకదుర్గా కళాసమితి విజయవాడ వారిచే ఏర్పాటు చేయబడింది తన గానమాధుర్యముచే యావద్భారతజాతి మన్ననలను పొందిన యం యస్. సుబ్బులక్ష్మి సంగీతసభను జయప్రద మొందించుటకు కిశాభిమానులందరి సమితివారు కోరుచున్నారు. ప్రవేశానికి టిక్కెట్లు ఉన్నాయి.

పాక్ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా "ఆజాద్ కాశ్మీర్" ప్రాంతాన్ని ఏప్రిల్ 8వ సందర్శిస్తారట

♦ ♦ ♦

మే 9వ తేదీలోగా ఫ్రాన్సు దక్షిణ వియత్నాం నుండి తన సైన్యాలను ఉపసంహరించుకుంటుంది.

మేము

ఈలికలను – వాలికలను
చినిగినట్టి చీలికలను
మొలనుగట్టి దరియించే
దీనులం!
నాటి మానవులం!!
అకలితో అలమటించి
అన్నముకై యింటింటా
యాచించుచు చరియించే
దీనులం!
క్షుధా బాధితులం!!
శుద్ధాంతర సౌధంబుల
సంచరించు సిరి నెరుగక
మా గుడిశెల వసియించెడి
దరిద్రాంబ నర్చించే
భక్తులం!
తత్ప్రేమకు పాత్రులం!!
అన్నము నిట నర్థిస్తే
శునకముచే కరిపించే
శూరులతో పోరాడే
శక్తిలేని వారలం!
ధనములేని బీదలం!!

—వి. యస్. ఆర్. శర్మ

స్వీకారం

పునర్జన్మ
రచయిత.
శ్రీ బెల్లంకొండ రామదాసు
వెల రూపాయి పావలా
ప్రతులకు.
ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ

♦ ♦ ♦

ఉపహారము
రచయితలు శ్రీనివాస సోదరులు
(శతావధానులు)
తెలంగాణా రచయితల సంఘము,
హైదరాబాదు.

పిల్లల కథ

పండుగ ముచ్చట!

"పాపాయి"

మొన్నటి సంక్రాంతిపండుక్కి నేను మా అత్తయ్యగారి వూరు వెళ్లాను. ఆ వూరు చిన్న పల్లెటూరు. నే నుండే పట్నానికి షుమారు యిరవై మైళ్ల దూరంలో వుంటుంది. నేను పల్లెటూరు వెళ్లడం అదే మొదటిసారి. జీవం చచ్చిన పట్నంలో పుట్టిపెరిగిన నాకు ఆ పల్లెటూరు ఒక స్వర్గంలా కనుపించింది. ఎప్పుడూ ట్రాములూ, బస్సులూ, సైకిళ్లూ, రోడ్డుప్రక్క, రోడ్డు క్రింద ప్రవహించే మురుగు కాలువలూ, రోడ్డుప్రక్క "ధర్మం బాబూ!" అని దీనంగా విలపించే దిక్కులేని బీదవాళ్ళు, ఆ టాక్సీ కార్లతో హాయిగా అటూ యిటూ తిరిగే కులాసా పురుషులూ – వీళ్లను తప్ప మరేదీ చూచి యెఱుగని నాకు పల్లెటూరును చూస్తే మరి ఆశ్చర్యం కట్టదూ!

పండగ రేపనంగా ఆ వూరుచేరాను బస్సుమీద ప్రయాణంచేసి బస్సుమీద ప్రయాణం చేస్తుంటే ఆ చెట్లూ, పొలాలూ, తోటలూ, కాలువలూ చాల అందంగా కనుపించాయి. మా జగన్నాథం బావ, శాంతవాళ్ళు నా కంటేముందుగానే చేరారు అక్కడికి. వాళ్ళిద్దర్నీ వాళ్ళ బావ మద్రాసు తీసుకెళ్లి చదివిస్తున్నాడు పండక్కని జగన్నాథాన్నీ, శాంతనీ, వాళ్ళ అక్కయ్యనీ ఆవూరు తీసుకొచ్చాడు. అన్నట్లు చెప్పడం మరిచాను – శాంత అంటే జగన్నాథం చెల్లెలు. జగన్నాథాన్ని నేను 'జగం'అని పిలుస్తాను. వాళ్లిద్దరికీ నన్ను చూస్తే చాలప్రేమ. ఇద్దరూ చాలచనువుగా మాట్లాడుతారు. అందుకని వాళ్ళ నక్కడ చూడటం నాకు చాల సంతోషాన్ని కలిగించింది.

నేను వెళ్ళగానే మా అత్తయ్య నాకు తలంటి పోసింది. సాయంత్రం కాసేపు చదువు విషయాలూ, ఆవీ యివీ మాట్లాడుకున్నాం. రాత్రి కాగానే భోజనాలుచేసి పడుకున్నాం.

"మరి రేపు ప్రోగ్రాం ఏంటిరా జగం?" అన్నాను. "ఏముందీ? చీకటితో లేవటం కాలవస్నానం" అని ఆవలించాడు జగం. "తర్వాత?" అన్నాను. "అవన్నీ రేపు చూచుకొందాంలేగాని పడుకోరా నాకు నిద్రోస్తూంది"అంటూ దుప్పటికాళ్ళకు నిగడదన్నాడు. నాకుకూడా ప్రయాణపు అడలికవల్ల నిద రొస్తూ వున్నది చేలమీదనుంచి చల్లటి గాలివేస్తూంది. ఎక్కడనుంచో మల్లె పూలవాసన వస్తూంది. ఎప్పుడో నాకు తెలీకుండా హాయిగా నిద్రపట్టింది.

వేకువజామున కోడి కూయగానే శాంత నన్నూ, జగాన్నీ లేపి, తాను రొబ్బెమ్ములు చేయటానికి కూర్చుంది నేనూ, జగం, వాళ్ళ పాలేరు కొడుకు సుబ్బన్న ముగ్గురం కలిసి కాలువకు బయల్దేరాము. కాలువ అక్కడికి రెండు ఫర్లాంగుల దూరం వుంది. రెండు ఫర్లాంగులూ పందెంవేసికొని పరుగెత్తిస్తాగాము. మాలో సుబ్బన్న చాల వేగంగా పరుగెత్తాడు. జగం, నేను వెనుక పడ్డాము. సుబ్బన్న మేం వచ్చిందాకా ఆగాడు. ముగ్గురం కాలువ గట్టుకి చేరుకున్నాము. గుడ్డలన్నీ విప్పేసి గోచీలు పెట్టుకొని నీళ్ళలో దిగాము నాకు మొదట్లో నీళ్ళలో దిగడం చలి అనిపించినా, తీరా దిగింతర్వాత చలీ గిలీ అన్నీ మాయమైపోయాయి

సుబ్బన్న భలే యీతగాడు కాలువ కాల పెద్దదైనా యీ చివర నుంచి ఆ చివరకు, ఆ చివరనుంచి యీ చివరకు ఎన్నోసార్లు యీతి కొట్టాడు నాకూ, జగానికీ అసలు నీళ్ళంటేనే భయం అలాంటి మాకు యీతి యెలా వస్తుంది? కాని నీళ్ళల్లో కూర్చుంటే భలే బాగుంది. సుబ్బన్న రకరకాల యీతలు చూపిస్తున్నాడు బోల్లాపడుకుని, వెల్లకిలా పడుకొనీ, ప్రక్కగా పడుకోనీ యింకా ఎన్నో రకాలు యీతలు కొట్టేడు ఒక్కొక్క తడవ చాల లోతుగా వెళ్ళి మునిగి పైనిముసాలైనా బయటికొచ్చేవాడు కాడు నీళ్ళలో మునిగిపోయాడేమోనని మేముభయపడి కేకేస్తే నవ్వుకుంటూ పైకితేలేవాడు. ఇంకోకసారి చాలలోతుగా వెళ్ళి మునిగి నీళ్ళలోపల కుండామాదగ్గరికివచ్చి మాకాళ్ళనుపట్టుకొని భయపెట్టేవాడు. ఈ విధంగా తెల్లారేదాకా యీతలు కొడుతూనే వున్నాడు మాకుకూడ ఈతనేర్పాడు. 'నువ్వు భలే యీదుతావే సుబ్బన్నా! అంటే 'నాదొక లెక్కేటండి! మా తాతగోదావరినది యీ కొసనుంచి ఆ కొసకి యీడేవాట్టాడి' అన్నాడు సుబ్బన్న సుబ్బన్న మాకంటె మహా అయితే రెండేళ్ళు పెద్దేమో! అంతే! కాని వాడి జబ్బపుష్టి చూస్తుంటే మమ్మల్నిద్దర్నీ అవలీలగా తన్నేయగలడు. "నువ్వు చాల బలవంతుడివి సుబ్బన్నా!" అంటే "మరి బలంగా వుండనంటండి! పొద్దత్త మానం పొలంలో పనిజేస్తావుంటి నాకేగన్క మీలాంటి భోజనవుంటే నేనింకా యిట్టావుండే వాణ్ణేటి? హుం బీముడిసై పోనూ?" అని నవ్వాడు సుబ్బన్న. కాసేపాగి "నేను పొలానికెల్తానుగాని మీ రింటికాడకెళ్లండి. మద్దాన్నం వస్తానండి" అంటూ వెళ్ళాడు సుబ్బన్న. అతనెళ్ళిం తర్వాత జగన్నాథం అన్నాడు "ఒరేయ నిధీ! సుబ్బన్న చాల మంచివాడురా. పాపం! డబ్బులేక వాడు చదువు కోడంలేదుగాని, లేకుంటేనా ఎడి తెలివితేటలముందు మనమెంతరా!" అని కాసేపాగి పోయిన వేసవి సెలవుల్లో యిక్కడికివస్తే నాకు రేగపళ్లు, జీడిపళ్ళు, మామిపళ్ళు ఎన్నో తెచ్చిపెట్టాడు. తాచెట్లెక్కి తాటిముంజలు కొట్టిపెట్టేవాడు. నేను డబ్బివ్వబోతీసుకోడు. అయినా నేనే బలవంతం చేసి అప్పుడప్పుడూ లాగు లూ చొక్కాలూ యిస్తూంటాను" అన్నాడు జగం.

"మరి మీ అమ్మ కోప్పడదూ!" అన్నాను.

"మునుపు కోప్పడేదిగాని నేను మారాంజేస్తే వూరుకునేది. అదీగాక యీ మధ్య మా అమ్మని వొక గండం నుంచి వాడు తప్పించాడు.

"ఏంగండం?"అన్నాను."ఈమధ్య మాఅమ్మ కాలువలో స్నానం చేస్తూందట. ఇంతలో పెద్దపోటువచ్చి అమ్మ నీళ్ళలో పడిపోయింది. సుబ్బన్న వెంటనే నీళ్ళలోదూకి ఆమెని ఒడ్డుకు లాక్కొచ్చాడు అందుకని సుబ్బన్నంటే అమ్మకు యిప్పుడు కొంత ప్రేమ యేర్పడింది.

ఇలా మాటాడు కొంటూ బయల్దేరాం. ఒకసారి తలెత్తి చూశాను. అబ్బ! ఎంతటి చక్కటి దృశ్యాలు! కాలువ అవతల దూరంగా సూర్యుడుదయిస్తున్నాడు. సూర్యుని లేతకిరణాల కాంతికి నీళ్ళు ఎంగారు ఛాయతో తళతళ మంటున్నాయి. దారిలో మొలిచినపచ్చనిగడ్డిమీద రాత్రికురిసిన మంచుబొట్లు ముత్యాలులాగా ప్రకాశిస్తున్నాయి. ప్రక్కనున్న పొలాల్లో నీరు మెల్లగా ప్రవహిస్తోంది. మొగలిపూలవాసన కమ్మగా గాలిద్వారా వస్తోంది. కొన్ని పొలాల్లో పంటలు

(మిగతా 6వ పేజీ)

భరణీ పిక్చర్స్‌వారి "చింతామణి"లో పెసర్లపాలెమ్మమనే రేలంగి

ఎంత చక్కనిదోయి ! చిన్నారిలోకం
ఎంత సుందరమోయి ! మనబాలలోకం !
ఏ లోకములనుండి
బాలు లరుదెంచిరో !
ఏ సుమములను యేరి
బాలు లర్పించిరో !
వింత వింతల కథలు వినుపించు నెల్లపుడు
చిన్నారి లోకమున జాబిల్లి మామయ్య !
ఏ అభ్యుదయగామి
సృష్టించి నాడోగద !
ఏ అభ్యుదయవాది
నడుపుచుండెనొకద !
ఎందుకే చెల్లాయి ! నీకు వయ్యారంబు
చిన్నారిలోకమున జేరితిననేగద !
ఏ పేదబాలులకు
ఈ లోకమొక యిల్లా !
ఏ దీన పాపలకు
దివ్యస్వర్గంబొ యిది !
చిన్నారిలోకమును పెద్దలిక చూడండి !
చిన్నిపాపల మనసు లెరిగి వర్తించండి !
ఏ అమర జీవులిట
దీవనలు కురిపింపో !
ఏ మహత్తర ప్రగతి
శక్తులిట నిలచినవో !
పసిపాప మనసువలె రవిబింబ దీప్తివలె
చంద్రికల వెలుగువలె చిన్నారి వెలుగవలె !
ఏ సురుచిర స్వప్న
ములు తీరునో యిచట !
ఏ నందనోద్యాన
ములు మొలచునో యిచట !
ఈ లోకమున హాయి ! మరి యెచ్చటనులేదు
చిన్నారిలోకముకు జేజేలు నా వివిగా !

— "అడ్డుమిల్లి"

చిట్టి పొట్టి చైనా కథలు

చిలకా పిల్లీ

ఒకానొక రోజున చిలక పిల్లిని పలకరించింది.

"కాస్త మాటా మంతీ కూడా లేకుండా పరుగెత్తుకు పోతున్నావు ఎక్కడ కేటిటి నీ ప్రయాణం ? అన్నది చిలక.

పిల్లి కాస్త నిలబడి, నిరసనగా 'ఏం చెప్పమంటావ్ ! ఇక . ఈ ప్రాంతంలో క్షణం ఉంటేవొట్టు. వెలిపోతున్నాగా?' అని అంది.

'అదేమిటి ?' ఆశ్చర్య పడుతో అడిగింది చిలక.

'ఏముంది ? ఇక్కడెవరికీ నాపొడగిట్టడంలేదు. అందాకా ఎందుకు ? నా మాటా పాటా అంటేనే అసలు మండి పోతుంటారు!' అంది పిల్లి.

చిలకకి అర్థమయింది. నెమ్మదిగా 'అందుకని పారి పోతే మాత్రం నీకు వొరిగే లాభం ఏముంది ?' అని అంది.

'లాభానికేం? వెళతాను. నా యిష్టం వచ్చిన చోటికి పోతాను' అంది పిల్లి.

'పిల్లీ ! వెళ్లు, శుభం ! కాని వొక్కమాట. నీ పాడుబుద్ధి వెధవ గొంతూ మారందే నువు స్వర్గానికి వెళ్ళినా వొకటే ! నిన్నెవరూ గౌరవించరు. తెలిసిందా' అని చిలక మెత్తగా చీవాట్లు పెట్టింది.

కళ్ళార్పుకుంటూ 'మ్యావ్ మ్యావ్' అంటూ మాల్గింది పిల్లి.

రైతూ - కుందేలు

ఓ రైతున్నాడు. రెండకరాల మెట్ట ఉంది. దాన్నే నమ్ముకుని సాగు సేద్యం చేసుకుంటూ పెళ్ళాం బిడ్డల్ని పోషించుకుంటున్నాడు.

ఒకసారి ఏం జరిగిందంటే- ఓ మధ్యాహ్నంవేళ పొలం పోతున్నాడు. తాటితో పుగుండా పోతూంటే పక్క పొదల్లోంచి ఓకుందేలుపిల్ల కంగారు కంగారుగా దూకుతూపచ్చింది. అలా వెళ్ళి తాటిచెట్టుకు ఢీకొట్టుకుంది. ఆ దెబ్బతో చచ్చి పడిపోయింది.

రైతు చూశాడు. హాయిగా చీమతలంత కష్టం చెయ్యకుండానే కుందేలు దొరికింది. ఏంత బావుంది ? 'కాలు కదపకుండా కుందేలు వచ్చి పడుతూంటే ఇంకేం?' అని అనుకొన్నాడా తెలివి తక్కువ పెద్దమ్మ.

ఆ రోజు మొదలు పొలం వెళ్ళడం మానేశాడు. రోజూ తాటితోపులో కూచుని ఎదురు చూసేవాడు. అటు పైరు సిద్ధమయింది. తోటి రైతులు పైరుని ఇళ్ళకు తెచ్చుకున్నారు. ఈ రైతు పైరు ఆలనాపాలనా లేక అగమైపోయింది.

ఐనా అతడు రోజూ తాటితోపుకి వెళుతూనే వున్నాడు. కాని, నాటికీ నేటికీ ఇంకో కుందేలు వొస్తే వొట్టు !

కమ్మరి కోతలు

చైనాలో ఓ చోట కత్తులు కరాస్లు చేసే కమ్మరి ఉన్నాడు. మాంచి పట్టా కత్తులు చేసేవాడు. కత్తుల తో పాటు 'డాళ్ళూ' తయారుచేసేవాడు. కత్తిపోట్లు తప్పించుకోడానికి డాలును ఉపయోగిస్తారు. కమ్మరి పనిముట్లు బాగానే చేసేవాడు. మాంచి మాట కారికూడా.

ఎవరైనా డాలు కొనడానికి వొచ్చాడనుకోండి. వెంటనే కమ్మరి "అయ్యగారూ ! ఈ డాలు గొప్పతనం నోటి మాటల్తో చెప్పి లాభంలేదు. ఎంత లావు కత్తి కానీండి, ఆఖరికి చంద్రహాసం కానీండి ఈ డాలును చీల్చలేదు. అంతా పనివాడితనం !' ఇలా నోరూ రేట్లు చెప్పి బేరగాళ్ళని ఉబ్బేసేవాడు.

మరింకోరు కత్తుల బేరాని కొస్తే, కమ్మరి 'అయ్యగారూ! మీరీ కత్తి పుచ్చుకొని యుద్ధములో దిగితే డాలు వెంట డాలు పది డాళ్ళుకప్పు కున్నా సరే చీల్చి చెండాడేస్తుంది. ఈ కత్తి తెగిముక్కలై పడిపోవలసిందే నమ్మండి నా మాట !' అని గొప్పలు చెప్పేవాడు.

ఈ బేరాల తతంగా చూస్తూన్న ఓ కుర్రకుంక నవ్వుతో "కమ్మరి మామా ! ఈ కత్తి పుచ్చుకుని నీ ఖాళ్ళా నాలో ఉన్న డాళ్ళను చీల్చేస్తే అప్పుడిక....."

కమ్మరి మళ్ళానోరెత్తలేదు. నాడు మొదలు పని ముట్లు నాణ్యమే కాని, నోటి గోల తగ్గింది.

[చైనీస్ 'లిటరేచర్' నుంచి]

పండగ ముచ్చట

(4 వ పేజీ తరువాయి)

అలాగే వున్నాయి. కొన్ని పొలాల్లో పంటకోయబడికుప్పలువేసివున్నాయి. కాకులు, కొంగలు, పక్షులు గుంపులు గుంపులుగాపాడుకుంటూ ఆకాశంలో స్వేచ్ఛగా ఆడుకుంటున్నాయి. కొంతమంది పిల్లలు అప్పుడే దండు బాటగుండా పశువుల్ని తోలుకు పోతున్నారు. కొంతమంది రైతులు పొలాలికి వెళ్తున్నారు. మెల్లగా వూళ్ళో ప్రవేశించాము. ఎన్నో, ఎన్నెన్నో రకరకాల ముగ్గులతో ఊరంతా నిండిపోయి కల్యాణ మంటపంలా వున్నది. తాంబూరమీటుతూ హరిదాసు భజన చేస్తున్నాడు. బుడబుక్కలవాడు అట్టహాసంగా డప్పు వాయిస్తూ పాడుతూ యింటింటికీ వెళ్తున్నాడు. గంగిరెద్దు వాళ్లు తప్పెటలూ, తాళాలూ, సన్నాయిలతో 'పెబువుగారికీ దణ్ణం పెట్టా'మంటున్నారు. పగటి వేషగాళ్లు చుట్టూ చేరిన జనాన్ని కవ్విస్తూ నవ్విస్తూ వున్నారు. ఈ దృశ్యాలు చూస్తుంటే నా వళ్లు సంతోషంతో పులకరించిపోయింది. ఇంత చక్కని దృశ్యాలనూ, ఇంత మంచి మనుషులనూ అంతవరకూ నేను యెక్కడా చూచి యెఱుగను. అసలు స్వర్గమనేది ఏదైనా వుంటే అది ఆ పల్లెటూరే ననిపించి బ్రహ్మానందమయింది నాకు. జగన్నాథంకూడా నాలాగానే సంతోషంతో పొంగిపోయాడు.

తిన్నగా యింటికి చేరుకున్నాం. జగన్నాథం రెండు పతంగులు తెచ్చి నాకొకటి యిచ్చాడు. శాంత దారపు కండెల్ని తెచ్చి యిచ్చింది. 'మరి నీకు పతంగేది శాంతా ?' అన్నాను. "నాకా ? నాకెందుకు ? ఆడపిల్లలు పతంగు లెగరేస్తారేంటి ?"అని తుర్రుమని పరుగెత్తింది బయటికి పక్కింటి అమ్మాయి సుశీలతో.

పతంగులు తీసుకుని బయటకు వచ్చాం. శాంత పక్కింటి పిల్లలతో చెమ్మచెక్క ఆటఆడుతూంది. కొంతమంది పిల్లలు 'గొబ్బియల్లో'అని పాడుతున్నారు. కొంతమంది గోలీలాట లాడుతున్నారు. అంతా కోలాహలంగా వుంది. సరే, పతంగులను గాలిలోకి వదిలాం. గాలి మంచి వాటంగా వుంది. జగన్నాథం వదిలిన పతంగి చాలా యెత్తున యెగిరింది. కాని నాకుమాత్రం పతంగిని ఎగరేయడం సరిగాచేతకాలేదు. దాని మెలుకువలన్నీ చెప్పాడు జగన్నాథం. తర్వాత ఇంకెన్నో ఆటలాడాము. మధ్యాహ్నంకాగానే కమ్మగా భోంచేసి నిద్రపోయి మాడింటికి లేచాము. జగన్నాథం కారమ్ము ఆడదామన్నాడు. నేనూ, శాంతా ఒకవైపు, జగం, సుశీలా మరొకవైపు. జగన్నాథం పార్టీ గెలిచింది. "ఛా బావా ! నీవు సరిగ్గా ఆడలేదు. అందుకనే ఓడిపోయాం!" అంది శాంత తెచ్చుకున్న కోపంతో. "నువ్వు మహా తెగ ఆడినట్లు !" అన్నానవ్వుతూ. శాంత కూడాకొంటెగా నవ్వి సుశీలతో కలిసి బయటకెళ్ళిపోయింది.

ఇంతలో సుబ్బన్న వచ్చాడు. మా అత్తయ్య యిచ్చిన క్రొత్తగుడ్డలు కట్టాడాలు గొప్ప తనం నోటి మాటల్తో చెప్పి లాభంలేదు. ఎంత లావు కత్తి కానీండి, ఆఖరికి చంద్రహాసం కానీండి ఈ డాలును చీల్చలేదు. అంతా పనివాడితనం !' ఇలా నోరూ రేట్లు చెప్పి బేరగాళ్ళని ఉబ్బేసేవాడు.

మరింకోరు కత్తుల బేరాని కొస్తే, కమ్మరి 'అయ్యగారూ! మీరీ కత్తి పుచ్చుకొని యుద్ధములో దిగితే డాలు వెంట డాలు పది డాళ్ళుకప్పు కున్నా సరే చీల్చి చెండాడేస్తుంది. ఈ కత్తి తెగిముక్కలై పడిపోవలసిందే నమ్మండి నా మాట !' అని గొప్పలు చెప్పేవాడు.

ఈ బేరాల తతంగా చూస్తూన్న ఓ కుర్రకుంక నవ్వుతో "కమ్మరి మామా ! ఈ కత్తి పుచ్చుకుని నీ ఖాళ్ళా నాలో ఉన్న డాళ్ళను చీల్చేస్తే అప్పుడిక....."

కమ్మరి మళ్ళానోరెత్తలేదు. నాడు మొదలు పని ముట్లు నాణ్యమే కాని, నోటి గోల తగ్గింది.

[చైనీస్ 'లిటరేచర్' నుంచి]

'పచ్చీసు'

చిత్రకారుడు : కె. జి. ధర్,
— షోడూరు.

కొండయ్య ఏమీ మాట్లాడలేదు. తల వంచుకుని ఇంటికినడిచి వెళ్ళాడు. "ఇదేం అన్యాయం" అంటూ జనం రహస్యంగా గుసగుసలు చెప్పుకుంటూ వెళ్ళిపోయారు.

అంతా నాకు ఒక కలలా అనిపించింది. ఇంత మంచి పల్లెటూళ్లో యింతటి ఘోరాలా ? అని ఆశ్చర్య పోయాను. జగానికి కూడా భలే ఆశ్చర్యం వేసింది. ఏమిటి సుబ్బన్నా యీ అన్యాయం ?" అని అడిగాం. సుబ్బన్న అన్నాడు, "ఒస్ ! ఇదొక సంగతేనా ? ఇవి ఎప్పుడూ జరిగే వేగా ! ఇంతకంటే యెన్నోగోరాలు రోజూ నేను చూస్తున్నాను. మొన్న ఆ లచ్చయ్య కొడుకు యీరన్న నాయుడిగారి పడ్డను పొలందోలుకు పోలేదని ఆణ్ణి రకతంకక్కేట్టు కొట్టి జైలుకంపించాడు. దొంగతనం సేశాడని సెబితే పోలీసోళ్ళు నమ్మి ఆణ్ణి జైల్లో పడేశారు. అబ్బో ఇంకో గోరంవుంది. మొన్నరాత్రి....." "మరి ఊళ్ళోవాళ్లంతా నాయుడు గారిని ఏమనరూ ?" అన్నాను. "ఆరి బాబోయ్ !"అని యీ వూళ్లో బతకటమే! ఆయన్ని కాదనాలంటే పేనం మీద ఆశ ఒదులుకోవాలి. ఏమన్నా తబ్సీలు వొచ్చెనా, యిక పన్ను లెక్కువ చేయుటమో, లేకపోతే నాలుగు తన్నటమో చేస్తాడు. మళ్లీ మాట్లాడితే జైలు కంపేస్తారు. అందుకని ఆ రంటే ఈ వూళ్లో అందరికీ అడ్డల్ ! అరు సాల గొప్పోరు. ఆరికి మూడొందలెకరం పొలం వుంది. పదిమంది పాలేర్లు ఆరిదగ్గర పనిచేస్తుంటారు. నాయుడుగారు యెంతసెబితే వాళ్ళంత. ఎవర్నన్నా కూనిచెయ్యమన్నా చేత్తారువాళ్ళుకాడేయెదవలు. నాయుడింటికి మినిట్లుకూడవస్తారట. బాబూ యీసంగతులు నీ సెప్పానని యింకెవరికీ సెప్పవద్దు. సెపితిరా నా పానం తీత్తాడు నాయుడు" అన్నాడు సుబ్బన్న.

ఈ పోరం విసేటప్పటికి నాకు బలే భయం కలిగింది. ఏవేవో ఆలోచించుకుంటూ నడిచి యింటికివెళ్లాము. అందరం భోంచేసి ఆరుబయట పడుకున్నాం. ఆ బాధను మర్చిపోడానికి ఆ రాత్రంతా ఎన్నో కథలు చెప్పుకున్నాం. జగంచెప్పిన కథలూ, నేను చెప్పిన కథలకన్నా శాంత చెప్పిన కథలు చాల బాగున్నాయి. శాంత కొన్ని కథలు సొంతంగా కల్పించి చెప్పింది. అవిని.

'అబ్బో ! కవయిత్రి అయిపోతున్నావే' అన్నాను నవ్వుతూ.

'ఛా కొంటెబావా!' అని దుప్పటి కప్పుకుని పడుకుంది.

ఆ రాత్రి సుబ్బన్న కూడ మా పక్కనే పడుకున్నాడు. మర్నాడే పట్నానికి బయలుదేరాను. మా అత్తయ్య, మా చెల్లాయిలకనీ, మా తమ్ముళ్లకనీ ఎన్నో అప్పచ్చులు మూటగట్టి యిచ్చింది. అవన్నీ సంచిలో పెట్టుకొని బయలుదేరాను.

"బావోయ్ ! మరిచిపోయి దారిలోనే అన్నితినివేస్తావేమో జాగ్రత్త! అజీర్ణం చేస్తుంది!"అందిశాంతకొంటెగా కళ్ళు తిప్పుతూ. అత్తయ్యవాళ్లంతా నవ్వారు. నాకుకూడ నవ్వొచ్చింది కాని "నేనేమీ నీలాగ తిండిపోతును కానులే"అని వెక్కిరించాను. అందరూ తిరిగి నవ్వారు.

శాంతకు, జగానికి, సుబ్బన్నకు గుడ్‌బైచెప్పి బస్సెక్కాను. తిరిగి జీవంలేని పట్నంలో జీవితం గడుపుతున్నాను. ఆ పల్లెటూళ్లో వున్న ఆ రెండురోజుల అనుభవాలే యిప్పటికీ నా మెదడులో పనిచేస్తున్నాయి.

భారతదేశంనుంచి చైనా వెళ్ళిన మతగురువు రాజమాణిక్యం చైనా ప్రధాని చౌఎన్‌లైని కలుసుకుని సంభాషించినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఒకటో తారీఖు

(5 వ పేజీ తరువాయి)

చివరకు అడిగేస్తాడు !) ఎంతివ్వాలి మీకు ?

లాలాజీ. (సంతోషంతో పళ్ళికిలిస్తూ) ఆ ఎంతలెండి ... క్రిందటి నెల పది రూపాయలూ, ఈ నెల ఏడైతో కలిసి అరవయ్. మా పెద్దాడి కొట్లో మరో ఎనిమిది రూపాయలు వాడుకున్నారట ! అంతాకలిసి అరవై ఎనిమిదయింది !

మనోహర్ : (ఒక్కక్షణం పాటు వీణావేపు చూచి తల కిందికి దించుకుంటాడు ! మళ్ళీ గోళ్ళు కొరుక్కుంటూ) వీణా ! నీ దగ్గరూ నన్ను డబ్బు ఈయన కిచ్చేసెయ్ !

(లాలాజీ ఆశగా వీణవేపు చూస్తాడు ! ఒక్కక్షణంపాటు ఆలోచిస్తుంది. ఆ తరువాత...చేతి పనకదాచినడబ్బు లాలాజీవేపు విసిరేస్తుంది! ఆయన వాటిని ఏరుకుని లెక్కబెట్టుకుంటాడు !)

లాలాజీ : మనోహర్ బాబూ ! అమ్మాయి నలభై మాత్రమే ఇచ్చింది !

మనోహర్ : (కొంచెం చలించిన వాడై) తక్కింది జీతంరాగానే ఇస్తాలెండి !

లాలాజీ : మా పెద్దబ్బాయి కివ్వాల్సిన ఎనిమిది కూడా ఇప్పించండి ! వాడు నన్ను వేపుక తింటున్నాడు !

మనోహర్ : ఇదుగో, ప్రస్తుతానికి దీనితో సరిపెట్టుకోండి! (మనస్సంతా వ్యథతో నిలబడివున్న కారణంగాకూడ నిల్చోలేక పోతాడు, వెళ్లి పాపపడుకున్న మంచంమీద కూచుంటాడు !)

లాలాజీ : [ఒకసారి వీణా వేపు చూచి) సరే, అయితే వస్తాను ! రేపేవస్తువయినా కావాల్సివుంటే తప్పక రండిసుమా ! (వెళ్తాడు)

వీణా. (మిగిలిన రెండు పదిరూపాయలనోట్లవేపు మాటిమాటికీచూస్తూ కొంచెం రోషంగాఅనేస్తుంది) అయితే వీటినికూడా మీదగ్గరేవుంచుకోండి !

మనోహర్ : (ఆవిడ మొహంవేపు చూడకుండానే) ఎందుకు నాదగ్గర ? (కొంచెం విచారమైన కంఠంతో) ఏం చేయమంటావో నువ్వే చెప్పు వీణా !

(వీణా తన అంతర్యంలోని బాధను అణచుకోటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నది. ఆ నోట్లు సుళ్ళు భుద్లో దోపుకుంటుంది. వెళ్ళి తలుపుగడియ వేసి వస్తుంది.!

వీణా : (ప్రేమపూర్వకంగా మనోహర్ భుజం పట్టుకుంటుంది) స్నానం చేయండి, తొరగా ! అన్నం ఎప్పుడో ... (తలుపుకొట్టిన చప్పుడవుతుంది ! మనోహర్ ప్రశ్నార్థకంగా భార్యవేపు చూస్తాడు) మీరాళ్ళే స్నానం చెయ్యండి; నే చూస్తా ! (మనోహర్ లేచి స్నానాల గదిలోకి వెళ్ళిపోతాడు. తలుపు తట్టిన చప్పుడు మళ్ళీ అవుతుంది. బయట నుండి ఎవరో పిలిచిన శబ్దం — 'మనోహర్ బాబుగారూ !')

వీణా. (లోపట్నుంచే) లేగండి !

బయట శబ్దం. ఎక్కడికెళ్లారూ?

వీణా : ఆఫీసునుంచి రాలేదింకా !

బయటి శబ్దం : ఇప్పటిదాకా ... (ఒక రెప్పపాటు మౌనం) అయితే ఈ బిల్లు తీసుకోండి !

(వీణా తలుపు తెరుస్తుంది. ఇంటి యజమాని పొన్నుకర్రతో ప్రత్యక్షం)

యజమాని : చూడమ్మా యీ ! మూడు మాసాల అద్దె బకాయివుంది! ఆయనరావటంతోటే చెప్పండి, ఈ నెల్లో అయినా చెల్లించేస్తే బావుంటుందని! మా ఇంట్లో వాళ్ళంతా నన్ను తిడుతున్నారు; ఇల్లు ఖాళీ చేయించమంటున్నారు; కాని మనోహర్ బాబును చూస్తుంటే బాగామాట చెప్పబుద్ధే యదు! పిల్లలగలవాడని ఊరుకుంటున్నా ! అయినా ఎంతకాలమని చూస్తూ ఊరుకోగలను? (బిల్లు ఇస్తూ...) తప్పకుండాచెల్లించేయాలని చెప్పండి ! సరేనా?

వీణా . సరే చెబుతానులెండి.

(యజమాని వెళ్ళిపోతాడు; వీణా తలుపు మూసేస్తుంది.)

(స్నానంముగించుకొని మనోహర్ కూడా అప్పుడే ఇవతల గదిలోకి వస్తాడు. ఆకస్మాత్తుగా...మూలనున్న షెల్ఫు కింది అరవేపుకు దృష్టి పోతుంది. మొహం చిన్నబోతుంది.)

మనోహర్. (హెచ్చు స్థాయిన) అవునుగాని-ఇక్కడున్న పత్రికలన్నీ ఏమయ్యాయి ?

వీణా : (నిశ్చలంగా) నేను వాటిని అమ్మేశాను !

మనోహర్ : (కోపంగా మండిపడుతూ) అమ్మేశావా ? నీ కసలు బుర్రలేదు ! నన్నడక్కుండా వాటి నెందుకు అమ్మేయాలి? (నిరుత్సాహంగా)... అబ్బా ! నా కెలాంటి భార్య దొరికిందిరా బాబా !

వీణా : (రెచ్చిపోతుంది)..అవును! నాకు బుర్రలేదు ! (స్థిమితంగా వెళ్ళి పాప మంచంమీద కూచుంటుంది !) ఉదయం ఆ ఫీసు కెళ్ళే ప్పుడు అయ్యగారు ఎంతడబ్బు ఇంట్లో వదిలి వెళ్ళారో గుర్తుండే వుంటుందనుకుంటా ! ఈపూట అన్నం కూరలు ఉడికాయంటే ఎక్కడనుంచి ఊడిపడ్డయ్యను కున్నారు ? ... ఆఖరకు కట్టే పేర్లుకూడా లేవే ? (ఆమె ఇక తరువాత మాట్లాడలేక పోతుంది. కళ్ళ వెంట కన్నీళ్లు కారుస్తుంది. పాప పడుకున్న దిండులో తల దాచుకుంటుంది.) అవును ! నేనే అభాగ్యురాలిని ! మీకు భార్యగా మనోకరుదొరకాల్సింది ! (ఏడుస్తుంది...)

మనోహర్ : (ఒక క్షణంపాటు అయోమయ స్థితిలో వుంటాడు ! అతనిలో కోపం ఇగిరి పోతుంది. పశ్చాత్తాపం కలుగుతుంది. భార్యను అలా అన్నందుకు ! ఆ విణ్ణి సమీపించి కపోలాలు నిమురుతూ) దీని ! నన్ను క్షమించు ! ఎందుకో నాకు ఊరికే కోపమొస్తోంది. మనస్సేమీ బాగాలేదు ! అసలు విషయమేమిటంటే నువ్వు అమ్మేసిన పత్రికల్లో నాలుగైదుటిల్లో నే రాసిన గేయాలున్నాయి. అంతేగాక ఆ పత్రికంటే నాకు ఎంతో ప్రాణం ! సరే పోనియ్యి. నా గేయాలు అచ్చయిన పత్రికల్ని ఎలాగో మళ్లా సంపాయించు కుంటానులే ! (కొంచెంసేపు మౌనంగా వుండి ఆ తరువాత ఆవిణ్ణి తక్కపుచ్చుకొని పైకి లేవదీస్తాడు) లే వీణా ! లే ! నాకు చాలా ఆకలిగా వుంది, అన్నంపడ్డించు ! (ఆవిడ తల నిమురుతాడు. మళ్ళా బలవంతంగా చేతులు పుచ్చుకొని నిల్చోబెడతాడు) ఏదో తొందరలో అనేశాను, అంత మాత్రానికే బాధపడాలా ? ..... మొహం ఎలావుందో మాడు !...

(వీణా కళ్ళు పమిట చెంగుతో వత్తుకుంటూ లేచి నిల్చుంటుంది. అంతలోనే బయట తలుపుకొట్టిన చప్పుడవుతుంది. భార్యా భర్తలు గాభరాపడిపోతారు; ఒకరి మొహం ఒకరుచూసుకుంటారు)

వీణా : మీరు కాస్త వంటింట్లో కెళ్లి కూచోండి; నే చూస్తాను.(మనోహర్ తలవంచుకొని లోపలికెళ్ళిపోతాడు. వీణా లోపల్నుంచే అడుగుతుంది) ఎవరూ ? ఆయన గారింట్లో లేరు !

బయటనుంచి: వదినా! నేనమీలేంద్ర? వీణా ! (వంటింటి వేపు తిరిగి) ఏమండోయ్ ! మీ మిత్రుడు వీరేంద్ర వచ్చాడు.

(వీణా తలుపు తెరుస్తూంది. వంటింట్లో నుంచి మనోహర్ వస్తాడు)

వీరేంద్ర : ఏంబ్రదర్ ! లోపల ఉండికూడా లేరని చెప్పిస్తున్నావేం? ఏంటివిషయం ?

మనోహర్ : ఏమీ లేదులేవోయ్! అవునుగాని నువ్వు వర్జిఘాల్‌లాగా కన్పిస్తున్నావే ! అవునులే, అంతపెద్ద లక్షాధికారి కొడుకువి ! మరోలా ఎట్లా వుంటావులే ! ఒకటి చెబుతా విను . ఒకటో తారీఖున మధ్యతరగతి మర్యాదస్తుడి ఇంటి గడప తొక్కకూడదు. ప్రస్తుతపరిస్థితుల్లో ఈ నియమాన్ని పాటించడం అవసరంగా కన్పిస్తోంది !

వీరేంద్ర : భలే చెబుతున్నావే ! ఒకటో తారీఖున మర్యాదస్తుడి గడప తొక్కవద్దంటున్నావు, కాని నెల రోజులకూ ఆవేశకరా అనందంగా వుండేది మనుషులు ! బ్రదర్ ఒకటో తారీఖంటే 'గోల్డెన్‌డే' ! తెలిసిందా ?

(వీణా ఆ సంభాషణ వినలేక స్నానాల గదిలోకి వెళ్ళింది)

మనోహర్ : (దీర్ఘంగా నిట్టూర్చుతూ)నిజంగాఒకటోతారీఖు'గోల్డెన్‌డే' ఐతే ఎంతబావుండును, వీరేంద్ర! కాని ప్రస్తుతం అలాకాదు! ఒకటో తారీఖంటేనే వణుకు పుడుతుంది; చెప్పలేని బాధ కలుగుతుంది! ఒకటో తారీఖు నిజంగాఒకదుర్దినంలాంటిది... ఈ రోజు నే క్రితం విషయాలన్నీ బాధల్ని మోసుకొస్తాయి! నీకు తెలీదు, బ్రదర్: ఇవ్వాళ్ళే ఎంతమంది మహానుభావులు ఈ గడపెక్కి....దిగిపోయారో! దిగిపోతూ నన్నెంత ఆడిపోసుకున్నారో!

వీరేంద్ర : (బాధగా) ఏంటో మనోహర్! ఈ సమాజ వ్యవస్థ ఇలా ఎందుకున్నదో అర్థంకావటం లేదు! (ఒక క్షణంపాటు మౌనం! బాధను తగ్గించుకునే ప్రయత్నంలోవుండి) చూడు మనోహర్!...నేనో కొత్త గేయం రాశాను! వింటావా ?

మనోహర్. బ్రదర్! నన్ను క్షమించు ! ఇప్పుడు నా మనస్సేమీ బాగాలేదు ! నువ్వు ఏం చదివినా నా బుర్రకెక్కేట్లు లేదు ! (బాధగా గదిలో అటూ ఇటూ పచార్లు చేస్తుంటాడు) రెండు నిమిషాలముందే మా ఆవిడతో పోట్లాడాను. ఈ దారిద్ర్య బాధను ఎలాగైనా ఎదుర్కోవచ్చు: కాని ఈబాధ మనిషి మనస్తత్వాన్నే మార్చేస్తూంటుంది, అప్పుడప్పుడు ! మా ఆవిడంటే నాకెంతో ప్రేమ ! ఉభయులం ఎన్నో విషయాలు నిత్యం చర్చించుకుంటూ ఎంతో అన్యోన్యంగా వుంటాం; కాని ఆవిణ్ణి నేను సుఖపెట్టలేక పోతున్నాను ! ఈ పిల్లల్ని సరిగా పోషించుకునే స్థితిలో కూడా నేను లేను ! వాళ్ళు నవ్వుకుంటూ కేరింతలు కొడుతు ఉండగా మూడాలని ఏంతో అభిలాష పడతా ! కాని ... వాళ్ళ మొహాలెప్పుడూ ముడుచుకునే వుంటాయి! ఈ చిన్న వయస్సులోనే వాళ్లు గంభీరంగా కన్పించటం నాకు బాధగా వుంటుంది ! ఇదంతా నేనెలా సమీంచగలనో నువ్వే చెప్పు !

వీరేంద్ర : (దీర్ఘంగా శ్వాస విడుస్తూ) నిజం ! నిజం ! నువ్వు సహించలేవు ! నేనూ సహించలేను!... ఈ సమాజాన్ని ధ్వంసరచేయాలని పిస్తోంది నాకు !

మనోహర్ (నవ్వుతాడు. వీరేంద్ర ఆశ్చర్యంగా అతని వేపు చూస్తాడు.) బ్రదర్ ! ఈ అర్థంలేని ఆవేశాన్ని కట్టిపెట్టు ! (గంభీరంగా) ఈ సమాజాన్ని ధ్వంసంకాదు చేయాల్సింది నువ్వు. దీన్ని నువ్వు ఉజ్జ్వలంగా నిర్మించాలి ! ఈ పీడతనం, ఈ బాధలను తొలగించటానికి ప్రయత్నం చేయాలి ! ఈ పీడతనాన్ని సమాజంలో విస్తరింపచేయటానికి ప్రయత్నించే వ్యక్తుల కుతంత్రాల్ని పటాపంచలు చేయాలి !...చెప్పు ! ఇలా చేస్తావా నువ్వు ? దీనికి సన్నద్ధుడవేనా ? చెప్పు !

(వీరేంద్ర మనోహర్‌వేపు అలాగే చూస్తూండి పోతాడు.)

ఆస్ట్రేలియాలో ఎవ్వరినీ పరిమ్కర్తగా నతిచెయ్యనివ్వమని ప్రైంచి విదేశాంగమంత్రి పిసే అన్నారు.

ఫోటో : పిల్లా సుబ్బారావుశాస్త్రి

పిల్లలకు వారపత్రిక

బాలపత్రికా సంపాదకులు న్యాయపతి రాఘవరావుగారు ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు -

తెలుగులో పిల్లలకు వారపత్రికలు లేవు. కొందరు ప్రచురించారు. కాని వారిప్రయత్నం కొనసాగలేదు. ఈ సమయంలో బాలలకు వారం వారం వచ్చే పత్రిక అవసరమయింది. అంచేత "బాలానందం" అనే పేరుతో ఒక పిల్లల వారపత్రికను ఉగాదినుండి ప్రచురించుటకు సంకల్పించాము. బాల రచయితలు, బాలలు, ప్రభుత్వం, వ్యాపారసంస్థలు సహకరిస్తే ఈ వారపత్రిక సక్రమంగా నడిచి బాలలకు విజ్ఞానం - వినోదం సమకూరుస్తుంది. ఆ సహకారం లభిస్తుందని ఆశిస్తున్నాను.

ఈ ఉగాదికి విడుదలకానున్న భరణీ పిక్చర్స్‌వారి "చింతామణి"లో భానుమతి